నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

1

ఆదివారం | ఫిబ్రవరి 16, 2025 | www.navatelangana.com

18న రౌండ్ టేబుల్ సమావేశం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

బీసీ సమాజ్ ఆధ్వర్యంలో 18వ తేదీన బీసీ సమగ్ర కుల గణన నివేదికపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్ తెలిపారు. శనివారం వారి కార్యాలయంలో కరపత్రం విడుదల చేశారు. ప్రెస్ క్లబ్ మహబూబ్‌నగర్ నందు బీసీ కులసంఘ నాయకులు, మేధావులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు విద్యార్థి సంఘ నాయకులతో బీసీ సమగ్ర కులగణన నివేదికపై రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు హాజరవుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్రఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్,కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి ముదిరాజ్,బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ జి. సత్యనారాయణ సాగర్, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ ఆంజనేయులు,బీసీసమాజ్‌సభ్యులువిశ్వనాథ్,తిరుపతయ్య,రఘు పాల్గొన్నారు..

ఎంపీటీసీ స్థానాల తుది జాబితా విడుదల



నవతెలంగాణ -నవాబ్‌పేట

మండల ఎంపీటీసి స్థానాలైనా 15 సెగ్మెంట్లలో ఎలాంటి అభ్యంతరాలు రాలేదని గత మూడు రోజులుగా వినతులను ఆహ్వానించి మండలంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. వారి ఏకాభిప్రాయాన్ని స్వీకరించి తుది జాబితాను నోటీసు బోర్డులో ఏర్పాటు చేశామని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 జనాభా ప్రాతిపదికన మండలంలో ఉన్న 42 గ్రామ పంచాయతీలో 50 వేలకు పైగా ఉన్న జనాభా ప్రకారం ఒక్కో ఎంపీటీసీ స్థానానికి 3,500 ఓటర్లకు ఒక ఎంపీటీసీ స్థానం కేటాయించాలనే ప్రతిపాదనతో 15 ఎంపీటీసీ స్థానాలను జడ్పీటీసీ స్థానాలకు అధికారికంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ గోవిందరెడ్డి ,పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ -సర్వే 28 వరకూ పొడగింపు :ఎంపీడీవో



నవతెలంగాణ- నవాబుపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనలో భాగంగా గతంలో చేపట్టిన సర్వేలో పాల్గొనని కుటుంబాలు దూర ప్రాంతాలకు వెళ్ళిన, వలస వెళ్లిన కుటుంబాలు గత సర్వేలో పాల్గొనకపోతే నేటి నుంచి ఈ నెల 28వ తారీకు వరకు సర్వేలో పాల్గొనేందుకు అవకాశం ప్రభుత్వం వెసులుబాటును కల్పించామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్వేలో పాల్గొనాలని తెలిపారు. కుటుంబాలు అధికారులకు సహకరించాలిలని ఎంపీడీవో సూచించారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

- సేవాలాల్ జయంతిలో మాజీ మంత్రి..



నవతెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ లో శనివారం నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని అన్నారు.ఆయన ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రస్తుత తరం మీద ఉందని చెప్పారు.గిరిజనులకి రాజ్యాధికారం కల్పించేందుకు తండాలను కేసీఆర్ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన విషయం గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందన్నారు. తన హయాంలో మహబూబ్ నగర్ నియోజక వర్గ పరిధిలోని తండాల్లో రోడ్లు, తాగునీటి సౌకర్యం, కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనాలు, క్రిడా ప్రాంగణాలు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించినట్టు చెప్పారు. గిరిజనభవన్, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలంతో పాటు రూ 1.10 కోట్ల నిధులు ఇచ్చి పనులు పూర్తి చేయించినట్టు చెప్పారు. గిరిజన విద్యార్థులు చదువుకునేందుకు ప్రత్యేక వసతి గృహాలు నిర్మాణం చేసిన్నట్టు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు,పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, సీనియర్ నాయకులు మనోహర్ నాయక్, రాంలక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, గణేష్, కిషన్ పవర్, రమేష్ నాయక్, పాల్గొన్నారు.

ఘనంగా సయ్యద్ షా రాజవల్లి దర్గా ఉత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత మున్సిపల్ కేంద్రంలో పురాతన చరిత్ర గల హజరత్ సయ్యద్ షా రాజవల్లి 414 వ ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం రాత్రి జరిగిన కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్ రాజవల్లి దర్గాకు చద్దర్ సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు ఘనంగా స్వాగత పలికారు. కార్యక్రమంలో రాజవల్లి ఉర్సు ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు



సేవాలాల్ జయంతిలో జడ్చర్ల ఎమ్మెల్యే..

నవతెలంగాణ-బాలానగర్



గిరిజన ఆరాధ్య దైవమైన సేవాలాల్ జయంతి వేడుకలను బాలానగర్ మండల పరిధిలోని పెద్దయిపల్లి చౌరస్తా వద్ద ఆలయ కమిటీ చైర్మన్ బద్రునాయక్ ఆధ్వర్యంలో శనివారం 286వ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనురుతి రెడ్డి హాజరై జయంతి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన ఆరాధ్య దైవం సేవలాల్ జయంతిని ఇలా జరుపుకోవడం ఎంతో గర్వకారణమని ఆయన కొన్ని ఆడారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, కేఎస్ఆర్ వెంకట్‌రెడ్డి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, హరి సింగ్ నాయక్, మోహన్ నాయక్, వివిధ గ్రామాలకు చెందిన గిరిజన నాయకులు ఉన్నారు.

గృహ నిర్మాణ అవసరాలకు ఇసుక సరఫరా

- కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో అడ్డాకుల మండలం లో కన్మ నూర్ రీచ్, పొన్నెకల్ లో రెండు ఇసుక రీచ్ ల నుండి మన ఇసుక వాహనం ద్వారా ప్రభుత్వ,స్థానిక గృహ నిర్మాణ అవసరాలకు ఆన్లైన్ లో ఇసుక సరఫరా కు బుక్ చేసుకోవచ్చుని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో పోలీస్ అధికారులు,తహశీల్దార్ లు, లు,ఇరిగేషన్, అధికారులతో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఇసుక సరఫరా,అక్రమ రవాణా అరికట్టడం పై చర్చించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన మిగతా ఇసుక రీచ్ లను ప్రారంభించి మన ఇసుక వాహనం ద్వారా,స్థానిక గృహ నిర్మాణ అవసరాలకు ఇసుక సరఫరా చేయాలని ఆదేశించారు. ఇసుక రీచ్ ల నుండి ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు కూడా స్థానికంగా ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఇసుక కొరత ఉన్న చోట క్రషర్ ఇసుక (రోబో ఇసుక) ఉపయోగించు వచ్చని, వినియోగ దారులకు అవగాహన కలిగించాలన్నారు.2024 ఫిబ్రవరి 16 న హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఫిల్టర్ ఇసుక తయారీ నిషేధం కనుక ఫిల్టర్ ఇసుక తయారు చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల టాన్స్పోర్ట్స్ కమిటీ లను కలెక్టర్ ఆదేశించారు.పోలీస్ శాఖ ఎస్‌హెచ్‌ఓ,తహశీల్దార్,ఎంపిఓఎ.ఈ ఇరిగేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన మండల టాస్క్ ఫోర్స్ టీమ్ లు ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు.ఇసుక అక్రమ రవాణా చేసిన వాహనాలు సీజ్ చేసి పెనాల్టీ లు విధించాలని ఆదేశించారుఅన్నారు. .డివిజన్ స్థాయిలో అర్‌డిఓడి.ఎస్పీ తనిఖీలు నిర్వహించి పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎస్పీ.డి.జానకి మాట్లాడుతూ పోలీస్,రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక అక్రమ రవాణా నిరోధానికి చర్యలు తీసుకో వాలని ఆదేశించారు సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,గనుల శాఖ సహాయ సంచాలకులు సంజయ్ కుమార్,భూ గర్భ జల వనరుల శాఖ డి.డి.రమాదేవి,డి.అర్.డి.ఈ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ బంజారా జాతికి ఆదర్శప్రాయుడు ' సంత్ సేవాలాల్ మహారాజ్ '

- సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ఆచరణలో ఉంచాలి : ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- సేవాలాల్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం హర్షనీయం
- గిరిజన సంఘాల రాష్ట్ర యువనాయకులు



మహబూబ్‌నగర్‌లో ఎమ్మెల్యే

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని,సేవాలాల్ బంజారా జాతికి ఆదర్శప్రాయుడు ' సంత్ సేవాలాల్ మహారాజ్ 'అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని అయ్యప్ప కొండపై కొలువైన సేవాలాల్ మరియమ్మ యాడి ఆలయం ఆవరణలో జరిగిన బోగ్ బండార్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణరాష్ట్రం లో అధికారం చేపట్టిన తరువాత ప్రతి తాండాకు బీటీ రోడ్డు వేయాలనే సంకల్పం తీసుకున్నారని తెలిపారు. అందులో భాగంగా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ, మహబూబ్ నగర్ లో ఉన్న తాండా లలో బీటీ రోడ్డు పనులకు 5 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రానున్న నాలుగు సంవత్సరాలలో ప్రతి తాండా కు బిటి రోడ్ వేస్తామని ఆయన స్పష్టం చేశారు. బంజారా లిపి లిగోర్ గోలిలి ఉందని తెలిసిందని, ముందుగా పెద్ద బాలశిక్ష తయారు చేయించి మీ పిల్లలకు నేర్పించాలని, అలాగే ఈ లిపిని 8 వ షెడ్యూల్ లో పొందుపర్చుకోవాలని తద్వారా మన బంజారా బిడ్డలకు ఉపాధి తో పాటు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ విద్యా నిధి లో పది శాతం గిరిజన బంజారా విద్యార్థులకు కేటాయిస్తామని ఆయన హామి ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కొన్నే ఉంటాయని, కాబట్టి మన బిడ్డలు వెయ్యి మంది కి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగే విధంగా మీరు తర్ఫీదు ఇవ్వాలని, గొప్ప లక్ష్యాలను సాధించేందుకు వారిని తయారు చేయాలని ఆయన సూచించారు. మీకు బ్యాంకు ద్వారా కోట్ల రూపాయలు ఫండ్ వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి బంజారా బిడ్డలను పరిశ్రామికవేత్తలు గా తయారు చేయాలని, అందుకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మనం ఎంత అభివృద్ధి చెందినప్పటికీ తరతరాలుగా వస్తున్న మన సంస్కృతిని సాంప్రదాయాలను మనం కాపాడుకోవాలని, వాటిని ఎప్పటికి విడనాడవద్దని ఆయన కోరారు. వచ్చే ఏడాది మరింత వైభవంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జరుపుకుందాం అని ఆయన అన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ఆర్.శేఖర్ నాయక్, కె.శేఖర్ నాయక్, చందర్ నాయక్, ...తునాయక్, దేవుజా నాయక్, రాము నాయక్, గంగా రామ్ నాయక్, నార్యా నాయక్, గోపాల్ నాయక్, చంద్ర నాయక్, సుభాష్ నాయక్, దశరథ్ నాయక్, తానాజీ, లక్ష్మణ్ నాయక్, సంతోష్ నాయక్, రాంనాయక్, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: సంత్ సేవాలాల్ జయంతి స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ ఎస్ యూనిట్ 3 ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య సేవాలాల్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ సేవాలాల్ బంజారా జాతికి ఆదర్శప్రాయుడని తన జీవితం మొత్తం బంజారా జాతి ఉన్నతికి ధారపోశాడని తెలిపారు.

నవాబ్ పేట : నవాబుపేట్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్లో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్286వ జయంతి ఉత్సవాలలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఏర్పాటు చేసిన మహా భోగ్ లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను ఆచరణలో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా గిరిజన యువ నాయకులు సంపత్ నాయక్ అజయ్ నాయక్ రవిందర్ నాయక్ లు మాట్లాడుతూ మహనీయులు పూర్వంలో దేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డిల్లీలో ఉన్న ఎర్రకోట నాగార్జునసాగర్ రైల్వే లైన్ల నిర్మాణం కష్టపడి చెమటోడ్చిన ఘనత వారిదే అని కొనియాడారు గోల్కొండ కోట నిర్మాణంలో కూడా పాలుపంచుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవి నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగం,వైస్ చైర్మన్ తులసిరామ్ నాయక్ సేవాలాల్ మండల కమిటీ అధ్యక్షులు నీల్య నాయక్ రాష్ట్ర గిరిజన యువనాయకులు రవిందర్ నాయక్ అజయ్ నాయక్ సంపత్ నాయక్ , భాస్కర్ నాయక్ తులసి రాం నాయక్ గోపాల్ నాయక్ జాను నాయక్ ప్రేమ్ కుమార్ నాయక్ కాంగ్రెస్ నాయకులు శ్రీహరి కొట్లరాజేష్.బంక వెంకటయ్య కొల్లి నర్సింలు, యువత అధ్యక్షుడు నీలకంఠ అంబదాస్ నాయక్ ఖాజా మైనోద్దీన్ వెంకట్ నాయక్ , శంకర్ నాయక్, సంతోష్ నాయక్ ప్రేమ్ చంద్ ఆనంద్ శివ కుమార్,రాము వివిధ గ్రామాల నాయకులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జడ్చర్లలో..



నవాబ్‌పేటలో..

శివ స్వాముల మహాపడిపూజ

నవతెలంగాణ నవాబ్ పేట..

మండల పరిధిలో ఉన్న తీగలపల్లి గ్రామంలో శివ స్వాముల ఆధ్వర్యంలో అనంత పద్మ స్వామి దేవాలయం దగ్గర శివ స్వాములు మహా పడిపూజ ఏర్పాటు చేసి శివనామస్మరణతో భక్తి శ్రద్ధలతో మహాపడి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాసు గురుస్వామి ఆధ్వర్యంలో నెత్తికోపుల ఆశన్న స్వామి.రాఘవేంద్ర స్వామి గురు స్వామి భీమయ్య స్వామి గురు స్వామి,సాయిలు గురుస్వామి. శేఖర్, గురుస్వామి, మానయ్య. తీగలపల్లి,యువకులు పాల్గొన్నారు .



బోసిపోతున్న క్రీడామైదానాలు

- బోర్డులకి పరిమితమైన క్రీడా మైదానాలు
- క్రీడ ప్రాంగణంలో సదుపాయలు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ- వీపనగండ్ల

వనపర్తి జిల్లా వీపనగండ్లమండలంలో క్రీడా మైదానాల లో జిల్లా స్థాయి అధికారులు సరైన వసతులు సామాగ్రి సమకూర్చకపోవడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయి . కొన్ని గ్రామాలలో క్రీడా మైదానాలు ధాన్యం ఆ రపోసుకోవడానికి ఉపయోగ పడుతున్నాయి. కొన్నిచోట్ల వ్యాయామం కోసం చేసిన సామాగ్రి తుప్పు పట్టి పోతున్నాయి. బోర్డులచే పరిమితమైన స్థలాలు క్రీడాకారుల ప్రాక్టీస్ లేక నిరాశలో గ్రామీణ స్థాయి క్రీడా కారులు ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మైదానాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి క్రీడా మైదానాల్ల కు నిధులు కేటాయించి, సామాగ్రి పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహించాలనిమండలంలోని యువజన , విద్యార్థి సంఘాల నాయకులు పలువురు డిమాండ్ చేస్తున్నారు.



క్రీడ ప్రాంగణంలో సదుపాయ లు ఏర్పాటు చేయాలి



గ్రామంలో క్రీడా మైదానాల్లో సదుపాయాలు లేక పోవడంతో గ్రామాల్లోని యువత క్రీడ పోటీల కోసం సాధన చేద్దామంటే సౌకర్యాలు సరిగా లేవు. ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు ప్రత్యేక దృష్టి సారించాలి. పూర్తిస్థాయిలో పరికరాలు సమకూర్చి సదుపాయాలు కల్పించాలి.

దయ్యపు రాజు,
క్రీడాకారుడు వీపనగండ్ల.

బోసిపోతున్న క్రీడామైదానాలు



గత డీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికి తీసేందుకు క్రీడ మైదానాలను ఏర్పాటు చేసింది కానీ ఆశించిన స్థాయిలో నిధులు సమకూర్చి క్రీడా సామాగ్రిని అసంపూర్తిగా పరికరాలు ఏర్పాటు చేసి ప్రజాధనం దుర్వినియోగం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉన్న క్రీడ మైదానాలపై ప్రత్యేక దృష్టి సారించి క్రీడలను ప్రోత్సహించాలి క్రీడాకారుల తయారీ కోసం ట్రైనర్లను ఏర్పాటు చేయాలి

డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్

గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించాలని లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడా మైదానాలను ఏర్పాటు చేసింది. గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువతి, యువకుల్లో దాగివున్న క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసి జిల్లా రాష్ట్రస్థాయిలో తీసుకువెళ్లాలని ఉద్దేశంతో గ్రామానికి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేశారు. ఒక్కొక్క క్రీడ మైదానానికి ఐదు లక్షలు వెచ్చించి ఈడ మైదానాలు బోర్డులు స్థలాలలో వ్యాయామం కోసం క్రీడా పరికరాలు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అధికారులు వాటి వైపు చూడకపోవడం ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతుంది. గ్రామాలలో ఏర్పాటుచేసిన క్రీడా మైదానాల్లో కబడ్డీ వాలీబాల్ ఆడే విధంగా స్తంభాలను ఏర్పాటుచేసి వదిలేశారు అధికారులు వాటికి సంబంధించిన పరికరాలు ఏర్పాటు చేయకపోవడంతో క్రీడా మైదానాలు బోసిపోతున్నాయి. ఆశించిన స్థాయిలో క్రీడ మైదానాల్లో క్రీడలు నిర్వహించి యువతీ యువకులను వెలికి తీయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వాటి నిర్వహణ కూడా మర్చి పోవడం జరిగిందని ఆయా గ్రామాల యువతి , యువకులు ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తాం



మండలంలో అన్ని గ్రామాలలో క్రీడా మైదానాలు ఉన్నాయి కొన్ని గ్రామాలలో పరికరాలు తక్కువ ఉన్నాయి. వాటి వసతులకు ఏర్పాటు కోసం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వసతుల కల్పన కోసం కృషి చేస్తాం

ఎంపీడీవో శ్రీనివాసరావు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
ఆదివారం ఫిబ్రవరి 16, 2025 www.navatelangana.com

నేడు అమరచింతకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి రాక

నవతెలంగాణ- ఆత్మకూరు



అమరచింత మున్సిపల్ కేంద్రానికి నేడు ,ఆదివారం ఇటీవల రాష్ట్ర సీపీ ఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జాన్‌వెస్లీ అభినందన సభ, నిర్వహిస్తు న్నట్లు సీపీఐ(ఎం) ఆత్మకూరు మండల కార్యదర్శి ఎస్ రాజు పేర్కొన్నారు. అమరచింత వాసిగా విద్యార్థి దశ నుంచి ,అనేక సంఘాలలో ఉంటూ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ అభినందన కార్యక్రమం అమరచింత పట్టణం లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ అభిన ందన సభకు సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు అభిమానులు వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షున్ని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్



బీఆర్ఎస్ నాయకులు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డిని ఆయన గృహంలో కలిశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషిచేసి సాధించినటువంటి బైపాస్ రోడ్డు, పాలిటెక్నిక్ దూరస్తు, వసతి గృహాల పునర్నిర్మాణం వంటి అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, బైపాస్ రోడ్డు కోసం 73 కోట్లు, పాలిటెక్నిక్ దూరస్తు కోసం 22 కోట్లు మంజూరు అయ్యాయని వాటిని వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని వీధి పత్రం అందజేశారు.మాజీమంత్రి సాధించినటువంటి ఐటీ టవర్ నిలబెట్టినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ఐ టి టవర్ మంజూరు ముమ్మాటికి నిరంజన్ రెడ్డి కృషియేనని భవిష్యత్తు తరాల కోసం ఆలోచించి చేయడం చాలా మంచి పని అని, ఆయన అన్నారు. నిలిచిపోయినటువంటి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయనను కలిసిన బిఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ ,యువత అధ్యక్షులు చిట్యాల రాము, మైనార్టీ సెల్ అధ్యక్షులు జోయబ్ హుస్సేన్ ,రమేష్ ఉన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్ నందు శనివారం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నారు 60 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. కలెక్టర్ గా ఎస్ అమూల్య ,జిల్లా విద్యాధి, కారిగా ప్రసన్నకుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ గా వర్షిని విధులు నిర్వహి ంచారు. ఉత్తమ బోధన చేసిన వారికి పాఠశాల యాజమాన్యం బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లతా ఉపాధ్యాయులు, గంగాధర్, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ పటిష్టతపై ప్రత్యేక దృష్టి

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ -వనపర్తి

తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముందుకెళ్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసపురం పాఠశాలలో శనివారం విద్యార్థులకు, ఏకరూప దుస్తులు, విద్యాభ్యాస ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలోని పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. గ్రామస్తుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మాల రాములు వితరణ చేసిన విద్యా భ్యాసన ఉపకరణాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ విధంగా దాతలు ముందుకు వచ్చి పాఠశాల బలోపేతం కోసం పాటుపడాలని ఎమ్మెల్యే సూచించారు. రానున్న కాలంలో వనపర్తి జిల్లాలో శ్రీనివాసపురానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని జిల్లా మహిళా సమైక్య భవనం సైతం శ్రీనివాసపురం లోనే నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శ్రీనివాసపురం పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా సహకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులను విద్యాభ్యాసన ఉపకరణాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య,న్యాయవాది తిరుపతయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ విద్యాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుక


నవతెలంగాణ- వనపర్తి రూరల్



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ముందస్తు వేడుకలను జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ లు మొక్కలు నాటి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కేసీఆర్ పాలనలో తెలం గాణ రాష్ట్రం పచ్చదనంతో పాడి పంటలతో కళకళలాడిందన్నారు. తెలం గాణ అభివృద్ధి కోసం కేసీఆర్ ఆయురా రోగ్యాలతో ఉండాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్, కంచె రవి, స్టార్ రహీం, హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము, జోయబ్ హుస్సేన్, ఆరిఫ్, క్రాంతికుమార్, నీలం భాను, రఘు యాదవ్ తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణి

నవతెలంగాణ- పెబ్బేరు



పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిది అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం పెబ్బేరు మండలం బునాదిపురం గ్రామానికి చెందిన ఈరపాగ ఆశన్న చెందిన 54,000 రూపాయలు సీఎం రిలీఫ్ఫండ్ చెక్ ను కుమారుడు నాగరాజు కు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి ద్వారా అందించారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్ వనం మల్లేష్ యాదవ్ శ్యాంసుందర్ ఈ ఆంజనేయులు నాగన్న యాదవ్, కురుమన్న ,మహేష్ డీలర్ ఎల్లస్వామి బొగ్గుల సురేష్ యాదవ్ పట్నం రాముడు శాలుమియా మౌలాలీ ఈ రాముడు గ్రామ కాంగ్రెస్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణ రూప శిల్పి ఉపాధ్యాయుడే..

నవతెలంగాణ పెబ్బేరు

సమాజ నిర్మాణ రూపశిల్పి ఉపాధ్యాయుడని ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి అన్నారు. శనివారం పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంచిరావుపల్లి లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యా బోధన చేశారు.ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి జీవితంలో పాఠశాల ఒక కీలకమైన మధురమైన జ్ఞాపకమని విద్యార్థిలో వివిధరకాల నైపుణ్యాలను వెలికి తీసి సృజనాత్మకతను పెంపొందించి పెంపొందించే ఒకే ఒక వేదిక పాఠశాలయేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ గా గాయత్రీస్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పల్లవిజిల్లా కలెక్టర్ గా మేఘనఅడిషినల్ కలెక్టర్‌గా భానుప్రసాద్,ఆర్ జేడిగా రాంచరణ్ జిల్లా విద్యాధికారిగా నాగేశ్వరి,డిప్యూటీ ఎద్యూకేషన ఆఫీసర్ గా రేణుకఎంఈ ఓ గా మధులత తో పాటు 32 మంది విద్యార్థిని విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి వారి పాత్రలలో వ్యవరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, శ్రీదేవి,రాజు, శ్రీనివాస్ గౌడ్, అనురాధ, రాజేష్, సాయి రేణు, వేంకటేశ్వర్లు,కృష్ణ వేణి, చంద్ర శేఖర్,ఫాతిమా, బాస్కర్, శేఖర్, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన సీఆర్పీల కుటుంబాలను ఆదుకోవాలి

- వనపర్తి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణ విద్యాశాఖ పరిధిలో మెదక్ జిల్లా సమగ్ర శిక్షలో పనిచేస్తూ విధి నిర్వహణలో మృత్యువాత పడిన సీఆర్పీల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉండి శుక్రవారం మెదక్ జిల్లాలో ఇద్దరు సీఆర్పీలు రమేష్, శ్రీనివాసులు చనిపోవడాన్ని నిరసిస్తూ మృతులకు స్థానిక రాజీవ్ చౌరస్తాలో కొవ్వతులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు.బాధిత కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించి, 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం ఐడిఓసి లోని డీఈఓ కార్యాలయానికి చేరుకొని డీఈఓ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, వాహెద్, జిల్లా నాయకులు బాలవర్ధన్, రమేష్, రవి, యోషోప్, రవిశేఖర్, గోపాల్, ఉదయ్ కుమార్, శేఖర్, బాలమియ్య, సంతోష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దళిత యువకుడు చేతులను నరికిన వ్యక్తులను

కఠినంగా శిక్షించాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు

నవతెలంగాణ- వీపనగండ్ల

దళిత యువకుడు చేతులను నరికిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని . తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. తమిళనాడు రాష్ట్రం శివగంగ జిల్లా మేల పీడవూర్ గ్రామానికి చెందిన యువకుడు అయ్యా స్వామి నీ అగ్రవర్ణాల వ్యక్తులు చేతు లు నరికినందుకు నిరసనగా మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలోని బస్టాండ్ చౌరస్తా లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం కెవిపిఎస్ డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ అంబేద్కర్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ అగ్రకుల దురంకారంతో దళిత యువకుడు పై దాడి చేసి చేతుల నరికిన అగ్రకుల యువకులపై ఎస్సీ ఎస్టీ కేసు అట్రాసిటీ కేస్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు .. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి జీవిత శిక్ష విధించాలని ఇలాంటి కుల దుహంకార ఘటనలు పునరావతం కాకుండా పాలకులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఒక అండ చూసుకొని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో దళితులపై గిరిజన పై మరియు దళిత గిరిజన మహిళలపై అత్యాచారాలు మానభంగాలు కూడా పెరిగిపోతున్నాయన్నారు రోజురోజుకు పెరిగిపోతున్నాయి అన్నారు పెరిగిపోతున్నాయి అన్నారు . కాబట్టి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో రైతు సంఘం మండల కార్యదర్శి ఎండి మహబూబ్ పాషా వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కార్యదర్శి శంకర్, డీవైఎఫ్ఐ నాయకులు భాను, రైతు సంఘం మం బూరెలు డల నాయకులు ఖాజా హుస్సేన్, బొరెల్లి నరసింహ, పెంటయ్య రాముడు వీరస్వామి చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు



అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు

- సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా
- రాజీనామా చేసి మళ్ళీ గెలవాలని కేటీఆర్‌కు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సవాల్

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని, ఇల్లు నిర్మించుకుంటామనే భరోసా ఉన్న వారంతా ఇళ్ల నిర్మాణం చేపట్టుకోవచ్చునని వనపర్తి ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో జిల్లాలో సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా ప్రతి ఒక్కరికి అందుతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని రాజీనామా చేయాలంటూ ఇటీవల కేటీఆర్ మాట్లాడిన మాటలకు ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. దమ్ముంటే తండ్రి కొడుకులు బావ ముగ్గురు రాజీనామాలు చేసి మళ్లీ గెలవాలని మీకు డిపాజిట్లు కూడా గల్లంతవ్వడం ఖాయమని ఆయన సవాల్ విసిరారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిన మీరు నేడు గ్రామ గ్రామాన హరికథలు చెప్తే నమ్మేవారు ఎవరూ లేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వనపర్తి మండలం, వనపర్తి పట్టణానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెప్పులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్



స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు పరచాలని బీసీ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు కురు మూర్తి అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం అంద జేశారు.ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ. ప్రభుత్వం రిజర్వేషన్లను హక్కుగా ఇవ్వాలి కానీ బిక్షం ఇచ్చినట్లు ఉండకూడదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ 42 శాతం సీట్లు ఇస్తున్నాం దమ్ముంటే బిఆర్ఎస్,బీజేపీ పార్టీ కూడా ఇవ్వండి అనడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్ల లు ఇస్తున్నట్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించి అక్కడ కూడా ఆమోదించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు రాష్ట్రాలలో 50శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్లు మించకూడదని అన్నది అందరికీ తెలిసిందేనని, ఆ విధంగా చూస్తే ఎస్సీలకు 18శాతం, ఎస్సీలకు 11 శాతం, పోతే మిగిలేది 21, శాతం అంటే గత ప్రభుత్వంలో అమలైన రిజర్వేషన్ల శాతం 23శాతం ఇప్పుడు అంతకన్నా తక్కువనే వస్తుందన్నారు.కాబట్టి వెంటనే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అల్లాడి భగవంతుడు, జిల్లా నాయకులు కృష్ణ, బాలరాజు, వెంకటేష్ ,పట్టణ అధ్యక్షులు ఊంచె కొటి అంజి, మహేష్ యాదవ్ ,తదితరులు ఉన్నారు.

ఆర్టీసీలో దుకాణాలకు టెండర్లకు ఆహ్వానం

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి కొత్తకోట ఆత్మకూరు పెబ్బేరు బస్ స్టేషన్లలో ఖాళీ స్థలాలు పక్క షాపులు,నూతనంగా నిర్మించే తలపెట్టిన దుకాణాలలో వ్యాపారం చేసుకునేందుకు ఆసక్తి గల వారిని టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ టెండర్లు ఈనెల సోమవారం నుంచి పారంభమవుతాయన్నారు. మాన్యువల్ టెండర్లకు ఈనెల 20 వరకు, ఆన్‌లైన్ ద్వారా మార్చి 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఫారాలను డిపో మేనేజర్ కార్యాలయంలో తగిన రుసుము చెల్లించి టెండర్ ఫారాలను పొందవచ్చునని తెలిపారు.మరిన్ని వివరాల కొరకు మా ఫోన్ నెంబర్ 9959 226289, 9494019474, 7382829092లను సంప్రదించవచ్చని పెర్కొన్నారు.

ప్రాథమిక విధులు పాటించాలి

- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వి రజిని



నవ తెలంగాణ- వనపర్తి

విద్యార్థులందరూ ప్రాథమిక హక్కులు వినియోగించు కుంటున్న విధంగానే ప్రాథమిక విధులను కూడా పాటించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని అన్నారు గోపాల్పేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగ పరుచుకుంటున్న విధంగానే రాజ్యాంగం సూచించిన ప్రాథమిక విధులను కూడా కచ్చితంగా ప్రతి ఒక్క విద్యార్థి, పౌరులు ఆచరించాలని సూచించారు. అదే విధంగా విద్యార్థి దశలో విద్యార్థులకు అవసరమైన బాల కార్మికుల చట్టం, బాల్య వివాహాల చట్టం, వాహన చట్టం పోక్సోచట్టాల గురించి వాటిని అతిక్రమిస్తే అమలు అయ్యే శిక్షల గురించి తెలిపారు. అదేవిధంగా మాదకద్రవ్యాలు వాడటం వలన కలిగే తీవ్రమైన నష్టాల గురించి తెలియజేశారు.

మత్తు, మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత వారి బంగారు జీవితాలను మొదటి దశలో నాశనం చేసుకుంటున్నారని అన్నారు. కావున విద్యార్థులు ఎవరు కూడా అలాంటి వాటికి అలవాటు కాకుండా ఉండాలని కోరారు. మాదకద్రవ్యాలను తీసుకోవడం వలన సంతోషం కలుగుతుంటు. బాధలు దూరమ వుతాయి అనే అపోహ నుండి బయటకి రావాలని సూచించారు. మాదకద్రవ్యాలు వాడటం వలన మెదడు నాడీ వ్యవస్థ అన్ని రకాల శరీర అవయవాలపై ప్రభావం చూపి చిన్న వయసులో మరణిస్తున్న వారి సంఖ్య పెరిగిపోతుందన్నారు. మత్తు, మాదక పదార్థాలను మన పరిసరాలలో నియంత్రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణయ్య కళాశాల ప్రిన్సిపల్ వెంకటేష్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

భక్తుల శ్రేయస్సు కోసమే కృషి

- మార్కెట్ డైరెక్టర్ తూము విజయ్

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని నెలివిడి గ్రామ స్టేజ్ సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి దర్శనం కోసం భక్తులు ఇబ్బందులు పడకూడదని గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు భక్తులందరూ మట్టిని తరలించి చదును పనులను చేపట్టినట్లు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తూము విజయ్ తెలిపారు.గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాల ఏర్పాటుకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి చొరవతో కృషి చేస్తామని వెల్లడించారు.

షార్ట్ సర్క్యూటోతో ఎలక్ట్రికల్ షాపు దగ్ధం

- తప్పిన ప్రాణాపాయం
- పెను ప్రమాదాన్ని అదుపు చేసిన ఫైర్ ఇంజన్ లు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



నవతెలంగాణ- పెబ్బేరు

ప్రమాదవశాత్తు షాట్సర్క్యూట్ తో పెబ్బేరు పురపాలక కేంద్రంలోని ఎలక్ట్రికల్ షాపు పూర్తిగా దగ్ధమైన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో అర్ధరాత్రి జరిగింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం అర్ధరాత్రి తెల్లవారితే శనివారం ఒంటి గంట సమయంలో పెబ్బేరు మార్కెట్ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని కుమారుడు యుగంధర్ రెడ్డికి చెందిన శ్రీ లక్ష్మీ తిరుమల ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ షాపులో ప్రమాదవశాత్తు షాట్ షార్క్యూట్ జరిగి పొగలు వస్తుండటంతో షాపు ఎదురుగా పుచ్చకాయలు అమ్మేవారు నిద్రిస్తున్న సమయంలో కాలుతున్న వాసన వచ్చి లేచి చూశారు. షాపులో నుంచి పొగలు వస్తుండటంతో ఓనర్లకు ఫోన్ ద్వారా సమాచారమిచ్చారు. వెంటనే షాపు నిర్వాహకులు ఫైరింజన్కు సమాచారం ఇవ్వగా వారు వెంటనే అక్కడికి చేరుకొని మంటలను ఆర్పేశారు. కాని అప్పటికే షాపులో ఉన్న ఎలక్ట్రికల్ వస్తువులు, పీవీసీ పైపులు, తదితర సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. షాపు వెనకాలే నిర్వాహకుల ఫ్యామిలీ ఉండటంతో యుగంధర్ రెడ్డి స్థానికుల సహ కారంతో నిచ్చెన సాయంతో వారిని వెనక నుంచి బయటికి తీసుకొచ్చారు. ఫైర్ సిబ్బంది సమయానికి రావడంతో మంటల వ్యాప్తికి అడ్డుకట్ట పడింది. లేదంటే పక్కనున్న పెస్టిసైడ్, బార్ అండ్ రెస్టారెంట్ షాపులకు కూడా మంటలు వ్యాపించి భారీ ఆస్తి నష్టం జరిగేది.ఈ ఘటనతో షాపు ఓనరు యుగంధర్ రెడ్డి దిగ్భ్రాంతికి గురయ్యారు. 3 రోజుల క్రితమే షాపులో కొత్త స్టాకు పెట్టినట్లు తెలిపారు. సుమారు రూ. 35 లక్షల నుంచి రూ.40 లక్షల దాకా నష్టం వాటిల్లి ఉంటుందని అంచనా వేశారు.

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన చిన్నారెడ్డి,

ప్రమాద స్థలాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి శనివారం ఉదయం పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామన్నారు.

అగ్ని ప్రమాదం దురదృష్టకరం: ఎమ్మెల్యే

ఎలక్ట్రికల్ షాపు లో అగ్ని ప్రమాదం జరగడం దురదృష్టకరం మార్కెట్ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని కుమారుడు యుగంధర్ రెడ్డిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు. సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద పరిస్థితిని గమనించారు. సకాలంలో గుర్తించకుంటే మరింత ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండేది అన్నారు. అధైర్య పడవద్దని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, వ్యక్తిగతంగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.తహసీల్దార్ లక్ష్మి, ఆర్ ఐ రాఘవేంద్రరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా చేశారు.కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, రామన్‌గౌడు, నరసింహనాయుడు, పెబ్బేరు శ్రీరంగాపురం మండలాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ- వనపర్తి

కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ సహాయం అందించాలని ఎమ్మెల్యేను అభ్యర్థించిన గోపాల్పేట మండలం నాగపురం గ్రామానికి చెందిన శ్రావ్యకు మెరుగైన వైద్యం కోసం 1,15,000 విలువైన ఎల్ఓసీని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం అందజేశారు. కార్యక్రమంలో గోపాల్పేట మండలం మాజీ ఎంపీపీ సత్య శీలా రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ విద్య

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శనివారం, వడ్డేమాన్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థు లకు ,వచ్చే విద్యా సంవత్సరానికి ప్రవేశ నిమిత్తం అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కురుమూర్తి ,సతీష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి





నవతెలంగాణ ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలో ,బాల కిష్ట తండాలో..శనివారం సాయంత్రం గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ జయంతి వేడుకలను గిరిజనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుకారం నాయక్, వెంకటేష్ నాయక్, అంబ్రియా నాయక్, అనిత, ఆత్మకూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, రామకృష్ణ, తుకారం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పానగల్ : గిరిజన సంస్కృతి సాంప్రదాయాల తో పాటు వారి కల్పించిన రాజ్యాంగ హక్కులను కల్పించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాలయ్య నాయక్ అన్నారు పానగల్ మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి తాండ, పలు గ్రామాలలో శ్రీ సంతు సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ కార్యదర్శి కురుమన్న మాజీ సర్పంచ్ శాంతమ్మ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు బాబు నాయక్, సోమ్లా నాయక్ మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ అనిత సంగం నాయకులు ఏం రంజిత్ కుమార్ ఆనంద్ కుమార్ నాయక్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు తెలంగాణ భవన్ హైదరాబాద్ ల ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత ,రావుల చంద్రశేఖర్ రెడ్డి, మురాగోపాల్,పాల్గొన్నారు.



మదనాపురం : బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ అని ఆయా గ్రామాల గిరిజన సోదరులు అన్నారు. శనివారం మదనాపురం మండలంలోని కరివేనా తండా, నరసంగాపురం తండా, నర్సింగపురం తండా,రామన్నాడు తండా,కొన్నూరు తాండ దుప్పల్లి తండాలలో సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని గిరిజనులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఉత్సవాలను జరిపారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ... అహింసవాదానికి మూఢనమ్మకాలను పారద్రోయడానికి సేవలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారన్నారు. ఆయన చేసిన సేవలను స్మరించుకొని ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలు యువకులు ఆటలు పాటలతో బంజారా నృత్యాలు చేస్తూ అలరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు అనిత రామచంద్రనాయక్, అమ్రా నాయక్, బాబు నాయక్, పాండు నాయక్, నరేష్ నాయక్ సేవాలాల్ జయంతి సందర్భంగా మండలంలోని గిరిజనులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

వనపర్తి :బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను శనివారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాగవరం గ్రామ శివారులోని సేవాలాల్ భవన్ లో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి లంబాడి పూజారులు రాజ్ పవార్, బిక్ష్యా నాయక్ తో కలిసి సాంప్రదాయ బద్దంగా హెూమంలో నెయ్యి, కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు.కార్యక్రమంలో శంకర్ నాయక్, జాత్రు నాయక్, వాల్యా నాయక్ , స్పెషల్ ఆఫీసర్ పి. సీతారాం నాయక్, గిరిజన అభివృద్ధి అధికారి బీరెం సుబ్బా రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపిపి కిచ్చారెడ్డి, గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు చంద్రు నాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అర్జున్ నాయక్, మాజీ జడ్పీటిసి హనుమంతు నాయక్, వి. రాధా కృష్ణ, సూర్య నాయక్, కృష్ణా నాయక్, గిరిజన ఉద్యోగులు పాల్గొన్నారు.

మదనాపురం : బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ అని ఆయా గ్రామాల గిరిజన సోదరులు అన్నారు. శనివారం మదనాపురం మండలంలోని కరివేనా తండా, నరసంగాపురం తండా, నర్సింగపురం తండా,రామన్నాడు తండా,కొన్నూరు తాండ దుప్పల్లి తండాలలో సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని గిరిజనులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఉత్సవాలను జరిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచులు అనిత రామచంద్రనాయక్, అమ్రా నాయక్, బాబు నాయక్, పాండు నాయక్, నరేష్ నాయక్ సేవాలాల్ జయంతి సందర్భంగా మండలంలోని గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు.

నిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుష రాములు

నవతెలంగాణ -కల్వకుర్తి

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సర్వం కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఒక్కొక్కరికి 50 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ నిర్వాసితులు చారకొండ మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు యథావిధిగా కొనసాగుతున్నాయి. దీక్షా శిబిరాన్ని సందర్శించి నిర్వాసితులకు ఆయన మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న ఇళ్లను జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కూల్చివేశారని గుర్తు చేశారు. వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏపీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే : వ్యవస్థాపకులు ఎన్.రాజశేఖర్



నవతెలంగాణ - తెలకపల్లి

దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ప్రారంభమవుతుందని హైదరాబాదులోని బేగంపేట ల్యాబ్ ఇన్ఫర్మేటిక్ సాఫ్ట్వేర్ సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రాజశేఖర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కారువంగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎం చల్మారెడ్డి అధ్యక్షతన 9, 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్.రాజశేఖర్‌తో పాటు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.జగన్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలతో పాటు, పరీక్షల సమయంలో పాటించాల్సిన నియమాలు, నైపుణ్య పద్ధతులను వివరించారు. అనంతరం ల్యాబ్ ఇన్ఫర్మేటిక్ సాఫ్ట్వేర్ సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రాజశేఖర్ వారి టీం కలిసి 150 మంది విద్యార్థులకు 1లక్ష రూపాయల విలువైన బ్యాగులు, పరీక్ష ప్యాడ్స్, పెన్నులు మొదలైన విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్, మురళీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పత్తికొండ రాములు, శ్రీనివాస్, విజయ రెడ్డి, కురుమూర్తి, శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మండల పీఏసీఎస్ డైరెక్టర్ కృతజ్ఞతలు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల పదవీ కాలం ప్రభుత్వం మరో 6 నెలలు పొడిగించడంతో మండల పీఏసీఎస్ డైరెక్టర్ మధుగం బాలరాజు యాదవ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఫిబ్రవరి 15, 2020 పదవి బాధ్య తలు చేపట్టిన నాటి నుంచి ఎల్లప్పుడూ రైతాంగానికి అందుబాటులో ఉంటూ ప్రభుత్వపరంగా వచ్చినటువంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తూ దేశానికి వెన్నెముక అయినటువంటి రైతులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఫిబ్రవరి 15న పదవీకాలం పూర్తి అయినా మరో ఆరు నెలలు రైతన్నలకు నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా సేవ చేసే అవకాశం రావడం మా అదృష్టమని భావిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ, సహకార మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు మల్లురవి, ఇతర మంత్రివర్గానికి, ఎమ్మెల్యేలకు, తన విజయం కోసం పోరాడిన మిత్రులందరికి, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా అధ్యక్షులుగా చారకొండ బాబు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

నాగర్‌కర్నూల్ జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా చారకొండ బాబును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఉత్తర్వులను జారీ చేసినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు శివవీర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాముల నారాయణ తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బలమైన లీగల్ ప్రొసీజర్‌తో ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ని జిల్లావ్యాప్తంగా బలోపేతం చేయాలని వారు ఆదేశించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ఎన్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా అధ్యక్షులు చారగొండ బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతలను నీతి నిజాయితీతో నిర్వహిస్తామని, తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు శివవీర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు గౌని నాగేశ్వర్ రెడ్డి, ఎండి.సమీలకు,ఎన్‌హెచ్‌ఆర్‌సీలో స్వయం కృషితో పనిచేస్తున్న వివిధ జిల్లా అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు, ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మాతృభాషను మరవద్దు : ఎంఈఓ



నవతెలంగాణ-కొల్లాపూర్

మాతృభాషలో విద్యను అభ్యసించడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని కొల్లాపూర్ మండల విద్యాధికారి ఇమ్మానుయేల్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని, తెలంగాణ తెలుగు సబ్జెక్టు ఫోరం ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్(బాలికల) ఉన్నత పాఠశాలలో, మండలస్థాయి తెలుగు ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఇమ్మానియేల్ ప్రశ్నాపత్రాన్ని విడుదల చేసి, పరీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానాన్ని సంపాదించడానికి ఎన్ని భాషలు అయినా నేర్చుకోవచ్చు గానీ, మాతృభాషను మాత్రం విస్మరించవద్దన్నారు. తెలంగాణ తెలుగు సబ్జెక్ట్ ఫోరం జిల్లా బాధ్యులు, పరీక్షా నిర్వాహకులు వేదార్థం మధుసూదన శర్మ, డాక్టర్ గూడెల్లి శ్రీను మాట్లాడుతూ కన్నతల్లి వంటి మాతృభాషను ప్రతి ఒక్కరు గౌరవించాలని, ఇతర భాషల మోజులో పడి మాతృభాషను దూరం చేసుకోవద్దన్నారు. స్వేచ్ఛగా మన భావాలను ఇతరులతో వ్యక్తం చేయడానికి మాతృభాషనే ఎంతో ఉపకరిస్తుందన్నారు. తెలుగు ప్రతిభా పరీక్షకు కొల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో చదివే 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయి తెలుగు ప్రతిభా పరీక్షలో జిల్లా పరిషత్ గాంధీ స్మారక ఉన్నత పాఠశాలకు చెందిన వెంకటేష్ ప్రథమ స్థానాన్ని పొందగా, జిల్లా పరిషత్ నార్లాపూర్ పాఠశాలకు చెందిన భారతి శ్రావణిలు ద్వితీయ, తృతీయ స్థానాలను పొందారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఖుర్షాన్ అలి, మల్లికార్జున్, శ్రీదేవి, సుదర్శన్, నిరంజన్, బషీర్, బాలు, గంగన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'నిరుపేదల ఆపద్బాంధవుడు తలసాని అనిల్ రెడ్డి'

- యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న ఎంతోమంది బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజలకు తన సొంతంగా సహాయ సహకారాలు అందించి ఆదుకుంటున్న ఆపద్బాంధవుడు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి గోవిందు, శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పంతులు శ్రీనివాసాచారి కూతురు వివాహానికి తలసాని అనిల్ రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందించి ఆదుకున్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి, రాజు యాదవ్, బ్రహ్మచారి, హనుమంత్ రెడ్డి, శివానంద యాదవ్, శివ మహేష్ శ్రవణ్ రాజేష్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి..

స్టాంప్ డ్యూటీ నిధులు మంజూరు

- మున్సిపల్ కమిషనర్ యాదయ్య
- మల్లం కుంట వద్ద వ్యర్థ పదార్థాలు వేస్తే జరిమానాలు విధిస్తాం



నవతెలంగాణ-అచ్చంపేట

రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ నుంచి స్టాంప్ డ్యూటీ నిధులు ప్రభుత్వం అచ్చంపేట మున్సిపాలిటీకి రూ.2 కోట్ల 46 లక్షల 27 వేలు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ యాదయ్య తెలిపారు. శనివారం నవతెలంగాణతో కమిషనర్ మాట్లాడారు. నవంబర్, డిసెంబరు నెలలకు సంబంధించిన కార్మికుల జీతాల కోసం రూ.36లక్షలు ట్రెజరీకి పంపించడం జరిగిందన్నారు. కార్మికుల జీతాలు ఈఎస్ఐ, ఈపీఎఫ్ లాంటి పనులకు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిబంధనలు పెట్టిందన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగానే ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. నీరు వృధా చేయకుండా పట్టణ ప్రజలు సహకరించాలని వచ్చే వేసవిలో నీటి సమస్య ఎదుర్కోవడానికి ముందు జాగ్రత్తగా నీటి పొదుపు పాటించాలని సూచించారు. పైప్‌లైన్ లీకేజీలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. నీరు వృధా పోతున్న వాటిని గుర్తించి వెంటనే ఆన్, ఆఫ్ పరికరాలు బిగించాలన్నారు. మల్లం కుంట వద్ద వ్యక్త పదార్థాలు వేస్తే జరిమానాలు విధిస్తామని మటన్ వ్యాపారులను హెచ్చరించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు కొన్ని వీధి దీపాలు వెలగడం లేదు చేయిస్తామన్నారు. చికెన్ సెంటర్ల వ్యర్థ పదార్థాలు సేకరణకు త్వరలోనే టెండర్లు ఆహ్వానిస్తామని, మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే పనులపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. అచ్చంపేట పట్టణం అభివృద్ధికి ప్రజల సహకారం ఉండాలని ఆయన కోరారు.

ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో రవాణా కార్మికులకు జీవన భృతి చెల్లించాలని, వారి సంక్షేమ కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన మోటార్ వాహనాల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కురుమూర్తి, ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల మంది రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ వీరి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చట్టాలు తీసుకురాకపోగా వారి భవిష్యత్తును నిర్వీర్యం చేయడానికి అటు కేంద్ర ప్రభుత్వం-2019 మోటార్ వాహనాల చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫ్రీ బస్సు అమలు చేయడం వల్ల ఆటో రవాణా రంగంపై జీవిస్తున్న లక్షల మంది ఆటో కార్మికులు జీనోపాధి కోల్పోయి కనీసం ఆటో కిస్తీలు కట్టలేక ఫైనాన్స్ చెల్లించలేక ఫైనాన్స్ వ్యాపారులతోపీడికి భయపడి ఆటోలు అమ్ముకొని రోడ్డున పడుతున్నారన్నారు. ఫ్రీ బస్సు ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆటో కార్మికులు ఉద్యమిస్తే ఆటో కార్మికులకు జీవన భృతి రూ.12వేలు చెల్లిస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. మరొకవైపు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాత్రం ఆటో కార్మికులకు అన్యాయం చేయమని మీడియా సాక్షిగా, అసెంబ్లీ సాక్షిగా ప్రకటనలు చేస్తున్నారు.కానీ ఇప్పటివరకు వారి సంక్షేమ కోసం వారికి జీవనభృతి చెల్లించకపోగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదన్నారు. ప్రభుత్వం ప్రకటనలు చేయడం మాని ఆటోరంగ కార్మికులకు జీవన భృతి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తెలంగాణ నూతన ప్రజా ప్రభుత్వం వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఆటో రవాణా రంగ కార్మికులకు జీవన భృతి రూ.12వేలు చెల్లించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేసే విధంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు సంద సుధాకర్, కార్యదర్శి వెంకటస్వామి, సైదులు, వెంకటస్వామి, రాజు, శ్రీను, హుస్సేన్, సలేశ్వరం, మహమూద్, సుల్తాన్, కాజా, మైను, మహేష్, అంజి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సభ్యురాలు భవాని
- ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపొద్దు



నవతెలంగాణ-బిజినపల్లి

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సభ్యురాలు భవాని సూచించారు. శనివారం బిజినపల్లి మండలం పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ అండ్ సైన్స్ కళాశాల(ఎ)లో రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ సమాజంలోని ప్రతీ ఒక్కరికి ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వ్యాధి బారిన పడకుండా విద్యార్థులు వారిని చైతన్యవంతం చేయాలనే ఆలోచనతో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వివాహేతర సంబంధాలకు దూరంగా ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఒకే సిరంజిని ఎక్కువ మందికి ఉపయోగించడంతో హెచ్ఐవి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపకుండా వారిని చేరదీయాలన్నారు. సమాజాభివృద్ధిలో భాగంగా ప్రతి విద్యార్థి విద్యతో పాటుగా సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవాలన్నారు. ఆరోగ్య సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, శివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, రమేష్, ప్రకాష్, మనోజ్ కుమార్, ప్రవలిత, రమ్య తదితరులు పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారంతోనే.. వ్యాధి నిరోధకత పెంపొందుతుంది

- పశువైద్యాధికారి రాజేష్ కుమార్



నవతెలంగాణ - ఊరుకొండ

మూగజీవాలైన పశువులు, గేదెలు, మేకలు, గొర్రెలు మొదలగు వాటిలో వ్యాధి నిరోధకత పెంపొందాలంటే పౌష్టిక ఆహారం అందించాలని ఊరుకొండ మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్ఎంఎస్‌జీ గ్రామశక్తి వారి ఆధ్వర్యంలో పాడి రైతుల కోసం ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శేఖర్, స్టాఫ్ హన్మంత్ రెడ్డి, రమేష్, శ్రీశైలం, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

గిరిజన ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఎస్టీసెల్స్ రాము నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బంజారాల ఆరాధ్య దైవం అయినటువంటి సేవాలాల్ మహారాజ్ హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా గిరిజనులు భావిస్తారు. మనిషికి సహాయం చేసి, ప్రతిఫలం ఆశించొద్దని సేవాలాల్ మహారాజ్ అన్నారని తెలిపారు. మహరాజ్ చూపించిన మంచి మార్గంలో నడవడానికి బంజారాలు ముందు ఉండాలన్నారు. కార్యక్రమంలో కాటన్ మిల్ నాయకులు సూర్య ప్రకాశ్, మాజీ చైర్మన్ శ్రీశైలం, మాజీ వైస్ చైర్మన్ షాహెద్, పీఏసీఎస్ డైరెక్టర్ రాము నాయక్, నాయకులు మనోహర్ రెడ్డి, భవాండ్ల మధు, బొజి రెడ్డి, నూనె శ్రీను, సైదులు గౌడ్, మాధవ రెడ్డి, ముజ్జు, జంగయ్య, గోపాల్, వహిద్, ప్రశాంత్ రెడ్డి, మూర్తి, మల్లేష్, సత్యనారాయణ, పర్వతాలు, గోపాల్ నాయక్, గుండ్యా మాయక్, నిశాంత్ పాల్గొన్నారు.

బల్మూరు : మండల పరిధిలోని కొండనాగుల ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహంలో ఘనంగా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.



కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి పి.రాములు, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : గిరిజన దార్శనికుడు సంత్ సేవాలాల్ 286వ జయంతినీ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణారెడ్డి, మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రత్న శేఖర్, రాజప్ప, మహమ్మద్, అశోక్ కుమార్, కుములయ్య, శ్రీకాంత్ రెడ్డి, ఊర్మిళ విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గంగారం పెద్దతండలో నిర్మిస్తున్న ఆలయం వద్ద సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని



కిరణ్, పెద్ద తాండ మాజీ సర్పంచ్ మంగ్లీ, మాజీ ఎంపీటీసీలు లక్ష్మి గోపి నాయక్, హాలియా నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ దీప్లా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాల్యా నాయక్, రాంచందర్ నాయక్, రాము నాయక్, రెడ్యా నాయక్, బద్య నాయక్, పాండు నాయక్, మన్య నాయక్, గోపాల్ నాయక్, రవి నాయక్, శంకర్ నాయక్, పాండు నాయక్, బిజినపల్లి అనిల్ గౌడ్, మంగనూరు సత్యం, ఎండి.జాంగిర్, బోట్కా చంద్రశేఖర్ గడ్డపార శివ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలోని లక్ష్మీ నాయక్ తాండ, తుమ్మలకుంట తండా తదితర తండాలలో సేవాలాల్ చిత్రపటానికి వేసి పూలమాలలు వేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో గిరిజన జిల్లా నాయకులు తారాసింగ్, పండు నాయక్, జింపాల నాయక్, రాజు, నాగ శంకర్, ఇర్మాన్, రామ్లు, గోపాల్, ఆయా తండాల గిరిజన నాయకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ తోటి విద్యార్థులకు బోధన చేశారు. విద్యార్థులు ఒక్కరోజు అధికారులుగా తమ బాధ్యతలను నిర్వహించారు. తరగతి గదిలో చక్కటి బోధనోపకరణలను వాడి విద్యార్థులకు చక్కగా బోధించారు.అనంతరం అభినందన సభలో ఉత్తమంగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి చన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బహుమతులను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు మురళీమోహన్, కరుణ శ్రీనివాసులు, చాంద్ పాషా, మల్లేష్‌గౌడ్, భాస్కర్, రవికుమార్, విద్యార్థి అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో ఉన్న యూపీఎస్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను చక్కగా బోధించారు. కలెక్టర్‌గా శ్రీసాయి, డీఈఓగా శివకుమార్, ఎంపీడీవోగా కుల్సుం, ఎంఈఓగా అరవింద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నేహా వ్యవహరించారు. పాఠాలను చక్కగా బోధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.కార్యక్రమానికి విద్యాధికారి సత్య నారాయణశెట్టి హాజరయ్యి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నిరంజన్ ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా మనీషా, కలెక్టర్‌గా జగన్, జెయింట్ కలెక్టర్‌గా ఝాన్సీ, ఆర్డీడి కౌశిక్, డీఈఓగా జి.గణేష్, డిప్యూటీ డీఈఓగా పి.చంద్రశేఖర్, ఎంఈఓగా భాను ప్రకాష్ గౌడ్, తహసిల్దారుగా రాధాకృష్ణ, ఎంపీడీవోగా దీపిక విధులను నిర్వహించారు. అలాగే



40మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ ప్రతిభను చాటారు. ప్రతిభను చాటిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు భారతి, సునీల, సత్య శ్రీ, ప్రమీల, ఏ.రమాదేవి, ఎం.రమాదేవి, సాలమ్మ, సరళ దేవి, మంజుల, నందీశ్వర్ బి.శివుడు, కె.వెంకటస్వామి గౌడ్, బాలసుబ్రమణ్యం, కుర్మయ్య, ఆఫీస్ ఖాన్, సుమతి, శ్రావణి, విజయలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని మేధాన్స్ హై స్కూల్లో ఘనంగా విద్యార్థులచే స్వయం పరిపాలన దినోత్సం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్‌గా జి.తను శ్రీ, వైస్ ప్రిన్సిపాల్‌గా ఎం.మధు, కలెక్టర్‌గా జి.భానుతేజ, ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా ఎస్.నిహారిక, ఎంఈఓగా డి.అక్షిత, ప్రిన్సిపాల్ సెక్రటరీగా ఏ.భరత్, 50 మంది



విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠ్యాంశాల భోధనలో ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి కె.అక్షర, రెండో బహుమతి ఎం.నందిని, ప్రైమరీలో మొదటి బహుమతి జె.లవిత్రయ, రెండో బహుమతి అఖిల్ సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జి.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ జి.రవికిరణ్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డి.కృష్ణ తేజ, కృష్ణా రెడ్డి, స్కూల్ ఫౌండర్ రవీందర్ రెడ్డి, పీఈటీ ఎం.అనూష, హమీద్, శ్రీలత, శ్రీలక్ష్మి, భ్రమరాంబ, సైద, హిమబిందు, నౌషీన్, విష్ణుప్రియ, సునీత, అంజలి, నందిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





జిల్లా సదస్సును జయప్రదం చేయండి



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

సీఐటీయూ కార్మిక సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23న కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా సదస్సు జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, వి.వి.నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.రాజు కోరారు. శనివారం మూడు సంఘాల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌కు సంబంధించి ఇది పక్కా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌గా అభివర్ణిస్తూ సామాన్య ప్రజలపై భారాలను మోపుతూ కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడిదారులకు కట్టబెట్టే బడ్జెట్‌గా ఉందని ఈ దేశంలో కష్ట జీవులు, కార్మికవర్గం, ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులకు ఉపయోగకరంగా లేదని సంక్షేమాన్ని పేదరిక నిర్మూలన కొరకు బడ్జెట్‌లో కోటాలు లేవని, అలాగే ధరలు తగ్గుదల ఉపాధి కల్పన కార్మిక వర్గానికి కనీస వేతనాల రైతంగానికి సబ్సిడీలు మొత్తం తగ్గించే ప్రయత్నం చేసే బడ్జెట్ అని, అలాగే ఉపాధి హామీకి కోతలు పెట్టిందని విద్యా వైద్యాన్ని రంగాని విస్మరించిందని పెట్టుబడుదారుల రాయితీలకు పెద్దపీట వేసిందన్నారు. కాబట్టి ఇది కేవలం సంపన్నుల బడ్జెట్ అని తక్షణమే బడ్జెట్‌లో మార్పులు చేస్తూ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు ఉపయోగపడే విధంగా బడ్జెట్‌లో సవరణలు చేయాలని ఈ నెల 23న గద్వాల జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు జిల్లాలోని రైతాంగం, వ్యవసాయ కూలీలు, కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అలాగే ఈ సదస్సుకు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ, కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేరు నరసింహ పాల్గొన్నారు.

మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ (TGMFC) ద్వారా మైనారిటీ మహిళలకు 'ఇందిరమ్మ మహిళా శక్తి పథకం' కింద ఉచిత గృహ కుట్టు మిషన్లను అందిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.పి.రమేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీ మహిళా దరఖాస్తుదారులు TGOBMMS వెబ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు/ఆహార భద్రత కార్డు, వీటితోపాటు వయోపరిమితి 18-55 సంవత్సరాల మధ్య ఉండి, కనీస విద్యార్హత 5వ తరగతి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు ఉండి, శిక్షణ ధ్రువీకరణ పత్రాలను జతచేసి జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి కార్యాలయంలో మార్చి 2వ తేదీలోగ సమర్పించాలని ఆయన కోరారు.

చేనేత సహకార సంఘాల కమిటీల పదవీకాలం పొడిగింపు

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

చేనేత సహకార సంఘాల యొక్క పర్సన్ ఇంచార్జ్ కమిటీల (PIC) పదవి కాలం మరో 6 నెలలు పొడిగించినట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు పి.గోవిందయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు అనధికార పర్సన్ ఇంచార్జిగా ఉన్నటువంటి చేనేత/ సిల్క్/ ఉన్ని సహకార సంఘాలకు పదవీకాలం మరో ఆరు నెలలు అనగా ఫిబ్రవరి 10, 2025 నుంచి ఆగస్టు 9, 2025 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించిందని ఆయన తెలిపారు. మళ్లీ ఎన్నికలు జరిగే వరకు ఈ కమిటీలు తెలంగాణ సహకార సంఘం చట్టం 1964 ప్రకారం పని చేస్తాయని సూచించారు. జోగులాంబ గద్వాలలో 17 సంఘాలు, వనపర్తి జిల్లాలో 9 సంఘాలు, నాగర్‌కర్నూల్‌లో 4 సంఘాలు మొత్తం 30 చేనేత/ సిల్క్/ ఉన్ని సహకార సంఘాలు మరో 6 నెలలు పాటు పదవీకాలంలో ఉండనున్నట్లు ఆయన తెలిపారు.

రైతులను నట్టేట ముంచుతున్న రేవంత్ రెడ్డి సర్కార్

- బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య
- ఐజ మార్కెట్లో కంది రైతులను మోసం చేస్తున్న అధికారులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా మార్కెట్ డీఎం 50 కేజీల బస్తాకు 50 కేజీ + 600 గ్రాములు తీసుకోవాలని క్లియర్‌గా చెప్తుంటే.. కానీ ఇక్కడ ఉన్న అధికారులు దళారులు కాంగ్రెస్ పార్టీ కొమ్ము కాస్తూ రైతుల దగ్గర బస్తాకు అదనంగా (51 కేజీల + 300 గ్రాములు) 700 గ్రాములు తీసుకోవడం దుర్మార్గమన్నారు. అంటే ఈ లెక్క ప్రకారం కింటాకు 1.4 గ్రాములు తీసుకొని రైతులను కాంగ్రెస్ సర్కార్ నట్టేట ముంచుతుందని బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల పిలుపుమేరకు శనివారం మార్కెట్ యార్డు దగ్గరికి వెళ్లి వారితో పాటు కలిసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులను నిలదీస్తే మొఖం చాటేసి సమాధానం చెప్పకుండా వెళ్లిపోవడం రైతులను మోసం చేసినట్టే. రైతులను నట్టేట ముంచుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ రైతుల నుంచి తక్షణమే ఎకరాకి 6 క్వింటాళ్ల కందులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అదనపు కందులను తీసుకోవడం నివారించాలి. అదనంగా తీసుకున్న కందులను రైతులకు వెంటనే వెనక్కివ్వాలి. రైతుల దగ్గర దాదాపు క్వింటాకు అదనంగా 1 కేజీ + 400 గ్రాములు తీసుకొని రైతులను నట్టేట ముంచడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి సర్కార్ దరఖాస్తుల పేరుతో ప్రజలను అరిగోషాలు పెడుతూ రైతుబంధు ఇవ్వడంలేదు. రైతు రుణ మాఫీ చేయలేదు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వలేదు. కేవలం కాగితాలకి పాలను పరిమితం చేసిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ అన్నారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న పీఏసీఎస్ చైర్మన్‌ను రైతులు నిలదీయగా రైతులకు సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, మాధవ్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వివాహ వేడుకలలో యువజన కాంగ్రెస్ తాలూకా జనరల్ సెక్రటరీ ధరూర్ రవి



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన పలు వివాహ వేడుకలలో యువజన కాంగ్రెస్ గద్వాల తాలూకా జనరల్ సెక్రటరీ ధరూర్ రవి హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బరాస ఆంజనేయులు, సాయి, నాగరాజు, స్వామి, వెంకటేష్, పరుశరాముడు ఉన్నారు.

ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకున్న రైతులు

- పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి



నవతెలంగాణ - ఊట్కూర్

దీర్ఘ కాలిక అప్పులు తీసుకున్న రైతులు ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోవడం జరిగిందని పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి శనివారం నవతెలంగాణకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్ సహకారంతో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (మక్తల్)లో దీర్ఘకాల రుణాలు తీసుకున్న రైతులు వన్ టైం సాటిలైట్ కింద (ఓటీఎస్) కింద ఇప్పటివరకు 18 మంది రైతులు సద్వినియం చేసుకోవడం జరిగిందన్నారు. ఏకకాల రుణ పరిష్కార పథకం ఓటీఎస్ ఈనెల 15 తేదీ వరకు ముగిసిందన్నారు. దీర్ఘకాల రుణాలు తీసుకున్న రైతులకు అవగాహన కల్పించి ఈ అవకా శాన్ని వినిగించుకునే విధంగా చూడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యాసాగర్, మహేష్, ఎండి.మహిముద్ తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల వ్యాపారం విలవిల

- సగానికి తగ్గిన వ్యాపారం
- ప్రజలను వణికిస్తున్న బర్డ్ ఫ్లూ భయం
- తగ్గేదేలేదని అంటున్న చికెన్ ధరలు





నవతెలంగాణ-ఊట్కూర్

చికెన్ వ్యాపారం సగానికి తగ్గిపోవడంతో వ్యాపారస్తులు సతమతమవుతున్నారు. బర్డ్ ఫ్లూ రోగం భయంతో చికెన్ తినేవారు తగ్గిపోవడంతో వ్యాపారం సగానికి సగం తగ్గిపోయిందని చికెన్ దుకాణాల యజమానులు వాపోతున్నారు. చికెన్ దుకాణాలలో గిరాకులు లేకపోవడంతో వేలవేలబోతున్నాయి. ప్రజలు చికెన్ తినాలా వద్దా అనే సందిగ్ధంలో ఉండిపోయారు. మండలంలో మాత్రం బర్డ్ ఫ్లూ రోగం ఉనికి కూడా లేదని పశుసంవర్ధక శాఖ డాక్టర్లు పేర్కొంటు న్నారు. కానీ ప్రజల్లో మాత్రం బర్డ్ ఫ్లూ రోగం భయంతో చికెన్‌లు కొనలేకపోతున్నారు. దీనితో చికెన్ వ్యాపారం అనుకున్న స్థాయిలో జరగటం లేదని వ్యాపారక్షలు రాబోతున్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్‌లో 12 చికెన్ దుకాణాలు ఉన్నాయి. మండల వ్యాప్తంగా 23 గ్రామపంచాయతీలలోని గ్రామాలలో దాదాపు ఒక్కొక్క గ్రామంలో రెండు నుంచి మూడు చికెన్ దుకాణాలు దర్శనమిస్తాయి. కానీ గత వారం రోజుల నుంచి వ్యాపారం మందగించిందని చికెన్ దుకాణాల యజమానులు పేర్కొంటున్నారు. ఉదాహరణకు ఊట్కూర్‌లోని ఓ చికెన్ దుకాణం రోజు 40 కేజీల నుంచి 50 కేజీల వరకు చికెన్ వ్యాపారం జరిగేదని ప్రస్తుతం 10కేజీల నుంచి 15 కేజీల వరకు చికెన్ అమ్మకాలు అతి కష్టం మీద కొనసాగుతున్నాయని చికెన్ దుకాణం యజమాని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా చికెన్ అమ్మకాలు తగ్గిపోయినట్లు తెలుస్తుంది.

బంధువులు వచ్చిన చికెన్ నై..

బంధువులు, చుట్టాలు ఇంటికి వస్తే గతంలో మటన్, చికెన్ వండించి తినిపించే అలవాటు ఉండేది. ప్రస్తుతం ఇంటికి చుట్టాలు బంధువులు వచ్చిన చికెన్ తీసుకుని వచ్చి చేసి తినిపించాలనే ఆలోచన రావటం లేదు. చికెన్ అంటేనే ఎందుకులే అని పరిస్థితి నెలకొన్నదని ప్రజలు పేర్కొంటున్నారు. దీనికి కారణం బర్డ్ ఫ్లూ భయమే ప్రజలకు వణికిస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో చికెన్ తినకపోవటమే మంచిదని ప్రజలు పేర్కొంటున్నారు.

చికెన్ ధర తగ్గేదే లేదు..

బర్డ్ ఫ్లూ భయం ప్రజల్లో ఉన్న చికన్ అమ్మకాలు తగ్గిన చికెన్ ధరలు మాత్రం తగ్గేదే లేదనే రీతిలో ఉన్నాయి. కేజీ చికెన్ రూ.200 నుంచి రూ.240 ధర పలుకుతుంది. చికెన్ ధరలు తగ్గకపోవడంతో చికెన్ దుకాణాల వ్యాపారస్తులు ఆందోళనలో ఉన్నారు. ఒక పక్క వ్యాపారం మందగిస్తుంది, మరో పక్క చికెన్ ధరలు తగ్గటం లేదని పేర్కొంటున్నారు.

పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్







నవతెలంగాణ - నారాయణపేట

డీ-మోబిలైజేషన్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందికి అడిషనల్ ఎస్పీ ఎండి.రియాజ్ హుల్ హక్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల డీటీసీ ట్రైనింగ్ సెంటర్ పోలీసులకు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీసు చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు, శాంతి భద్రతలు పరీక్షించడానికి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ ఆధునిక టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడంతో పాటు అన్ని రకాల ఆయుధాల పరిజ్ఞానంపై పట్టు సాధించడానికి, ప్రజల రక్షణ కొరకు పోలీసుల వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు ఈ ఫైరింగ్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని, రెండు రోజుల పాటు నిర్వహించిన ఫైరింగ్ శిక్షణను జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది అందరూ హాజరై ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎస్.లింగయ్య, ఆర్ఐ అడ్మిన్ నరసింహ, సీఐలు శివ శంకర్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఆర్ఎస్ఐ శివశంకర్, ఎస్ఐలు, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైలంకు బయలుదేరిన శివ స్వాములు



నవతెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ నుంచి శనివారం శివస్వాములు పాదయాత్ర ద్వారా శ్రీశైలం బయలుదేరారు. ఈ సందర్భంగా శివ స్వాములు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి శివ స్వాములు పాదయాత్ర ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గుడ్డందొడ్డి 11కెవీ సబ్ స్టేషన్ మంజూరు

నవతెలంగాణ-ధరూర్

మండలంలోని గుడ్డందొడ్డి గ్రామంలో 11కెవీ సబ్ స్టేషన్‌ను ప్రభుత్వంతో మాట్లాడి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేయించినందుకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డికి మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నెట్టెంపాడు ప్రాజెక్టులో భాగంగా గుడ్డందొడ్డి గ్రామంలో రిజర్వాయర్ పంప్ హౌస్‌లు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఎప్పటి నుంచో సబ్ స్టేషన్ కావాలని రైతుల కోరిక ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే సహకారంతో గుడ్డందొడ్డి గ్రామానికి 11కెవీ సబ్ స్టేషన్ మంజూరు కావడంతో ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. సబ్ స్టేషన్‌కు రూ.260.87 లక్షల నిధులు విడుదల చేశారు.గుడ్డందొడ్డి గ్రామస్తులు రిజర్వాయర్ రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, విద్యుత్ శాఖ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణా రావుకి, ఎమ్మెల్యే క్రిష్ణ మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సహాయం అందించడమే కర్తవ్యం

- బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



నవతెలంగాణ - ఊట్కూర్

దేవుడిచ్చిన జీవితాన్ని ప్రతి ఒక్కరికి సహాయం అందించేందుకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలో శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కు సహాయంగా 75 వేల రూపాయలు విరాళంగా శివాజీ మహారాజ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కర్ శివాజీ మహారాజ్ ట్రస్ట్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమ తరలిస్తే కట్టిన చర్యలు

- డీఎస్పీ వై. మోగిలయ్య



నవతెలంగాణ - అలంపూర్

ఇసుకను అక్రమంగా తరలిస్తే కట్టిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ వై.మోగిలయ్య హెచ్చరించారు. శనివారం అలంపూర్ పట్టణంలోని తుంగభద్ర తీర ప్రాంతాన్ని ఎస్సై వెంకటస్వామితో కలిసి పరిశీలించారు.నది తీరంలో ఇసుక రిచ్ ప్రదేశాలను, సీజ్ చేసిన ఇసుక డంప్‌లను, ఇసుక క్వారీలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇసుక క్వారీల పై నిఘాఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని, ఇసుక అక్రమంగా రవాణ చేసే వారి పై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎవరైనా, ఎక్కడైనా అనుమతులు లేకుండా ఇసుక తవ్విన, రవాణా చేసిన లేద క్వారీలో పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణ చేయడం, తప్పుడు గమ్యం స్థానం లాంటి ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. క్వారీల దగ్గర పోలీసులుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని, అక్రమ రవాణా పూర్తి స్థాయిలో నిర్మూలించడం లక్ష్యంగా చేసుకుని ముందుకు పోవడం జరుగుతుందన్నారు. అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.



ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

అలంపూర్ మండల పరిధిలోని తుంగభద్రా నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు శనివారం ఎస్సై వెంకటస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కోనేరు గ్రామానికి చెందిన బోయ వెంకటరమణ అనే వ్యక్తి ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, దొంగతనంగా తన ట్రాక్టర్లో తుంగభద్రా నదిలో ఇసుకను నింపుకొని లింగనవాయి గ్రామానికి తరలిస్తుండగా ఇమాపురం గ్రామ ఊరి బయట పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలి

- ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు విజయ



నవతెలంగాణ - నారాయణపేట

మండల పరిధిలోని జాజాపురం గ్రామ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంపొందించడానికి తల్లిదండ్రుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు విజయ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మణెమ్మ మాట్లాడుతూ విద్యార్థులను ఉదయం చదివేటట్లు తల్లిదండ్రులు చూడాలని ప్రతిరోజు విద్యార్థులను క్రమం తప్పకుండా బడికి పంపాలని పదో తరగతి విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం అల్పాహారం అందిస్తున్నామన్నారు. తల్లిదం డ్రులు విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉదయం ఉపాధ్యాయులు వేక్ అప్ కాల్స్ చేస్తారని, వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటారని, విద్యార్థులను ఏబీసీడీలుగా విభజించామని తెలిపారు. కార్యక్రమంలో ఆరో తరగతి విద్యార్థులు వివిధ వస్తువుల గురించి ఆంగ్లంలో ప్రదర్శించి వాటి గురించి తల్లిదండ్రులకు తెలిపారు. కార్యక్రమంలో మధుసూదన్, భాను ప్రకాష్, లక్ష్మణ్, శశిరేఖ, శ్రీదేవి, నిర్మల, నరసింహ, ప్రతాప్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్

నవతెలంగాణ - నారాయణపేట

విద్యాశాఖకు మంత్రి ఏడీ విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో Exactly యు ఆధ్వర్యంలో క్లాస్ టు క్లాస్ ప్రచారం నిర్వహించి కళాశాల ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర కాలం గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం మంత్రిని నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేశారని, విద్యాశాఖకు మంత్రి ఏదాని ప్రశ్నించారు. కేసీఆర్ అడుగు జాడల్లోనే రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయిందని ఎటువంటి పట్టింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటుందని ఆరోపించారు. ఒకపక్క గురుకుల విద్యాలయాల్లో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు మరణిస్తుంటే మరోపక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో అరకొర సౌకర్యాలు, అధ్యాపకుల సమస్య, మంచినీటి సమస్య, సరిపోనీ తరగతి గదులు, శిధిలావస్థలో బిల్డింగులు, అద్దె భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు సంక్షోభంలో కూరుకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి అంతా కారణాలు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో విద్యా వ్యవస్థపై సుదీర్ఘంగా చర్చించే అవకాశం లేనటువంటి పరిస్థితి ఉన్నది. కాబట్టి తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించి, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విచారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల విద్యార్థులంతా రోడ్లమీదకి రావాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, కళాశాల అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి సురేష్, జిల్లా నాయకులు సాగర్, కళాశాల నాయకులు శంకర్, అనిత, ఆది, శ్రీనివాస్, నరేష్, ఆకాష్, నందిని, అంజలి, మహేశ్వరీ, శృతి, లావణ్య, అరుణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఉమ్మడి మహబూబ్‌నగర్

ఆదివారం | ఫిబ్రవరి, 16.2025 | www.navatelangana.com

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా సంయుక్త కార్యదర్శిగా కే అశోక్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ -ధరూర్

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జోగులాంబ గద్వాల్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా కే అశోక్ కుమార్ రెడ్డి ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ సూచనము వరకు జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈడిగ మహేష్ గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈడిగ మహేష్ గౌడ్ కే అశోక్ కుమార్ రెడ్డి కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జోగులాంబ గద్వాల్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ కు,రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం కు కృతజ్ఞతలు తెలిపారు. నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉపాధికి మార్గదర్శి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

- కల్వకుర్తి గడ్డ ఉపాది అడ్డా
- కూలీ బిడ్డలకు ఉపాధే లక్ష్యం
- తనవంతుగా పేదలకు సంక్షేమం
- నియోజకవర్గ అభివృద్ధికోసం పయనిస్తూ
- ఈనెల 17 జరిగే జాబ్‌మేళా
- సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి టాస్క్ సీఓఓ, ఐక్యతా పౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

కల్వకుర్తి గడ్డ ఉపాధికి అడ్డాగా మారబోతున్నది. ఉపాధి చూయిస్తూ... పోటీ పరీక్షలకు సమాయతం చేస్తూ.. నైపుణ్యం, ప్రతిభను చాటేలా యువతను నడిపిస్తూ... కల్వకుర్తిలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి యువత మోములో మెరిసి పోతున్నారు. కూలీ బిడ్డలు ఇక ఉపాధి పొంది కుటుంబాలు సంతోష పడేలా, యువతకు మార్గం చూయిస్తున్నారు. తెలంగాణలోనే యువతను అభివృద్ధిలోకి తెచ్చి అగ్రభాగానా నిలబెట్టాలని తపిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కల నెరవేరే రోజు అతి సమీపంలోనే ఉందని యువత, మహిళలు, విద్యార్థులు అంటున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఫాక్స్‌కాన్ కంపెనీ వారు నిర్వహిస్తున్న ఉద్యోగ నియామకాలలో బాగంగా టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు కల్వకుర్తి నియోజవర్గం వెల్దండ పరిధిలో 16 మంది మహిళలు ఇంటర్వ్యూలు పూర్తి చేసుకొని కంపెనీలో ఉద్యోగాలు పొందడానికి అర్హత సంపాదించారు.వీరితో పాటు 3వేల మంది మహిళలకు ఉద్యోగాలు ఇప్పించాలన్న లక్ష్యంతో ముందుకు కదులుతున్నారు. వెల్దండ మండలం చౌదరిపల్లి గ్రామంలో 31 మందికి నియామక పత్రాలు సైతం అందజేయడం జరిగింది. రాబోయే నాలుగేళ్ల కాలంలో ఎవరూ ఊహించని రీతిలో ఈ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాది అవకాశాలు పెంపోందింప చేయడానికి అహర్నిశులు కృషి చేస్తున్నారు.

మెరిపిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ప్రముఖ ఎన్‌ఆర్‌ఐ ఐక్యత పౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి యువత, మహిళలు, విద్యార్థుల మనుసుల్లో మెరిసిపోతున్నారు.ఎవరినోట చూసినా ఇదే మాట ఎవరీ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అని చర్చించుకుంటున్నారు. విద్య, వైద్యం, ఉపాధితో పాటు ఎవరూ...ఊహించని విధంగా సొంత డబ్బులు ఖర్చు చేస్తూ... పేదలకు అపన్న హస్తం అందిస్తున్నారు. గ్రామాలు, తండాలల్లో జీర్ణావస్థలో ఉన్న దేవాలయాలు నిర్మించి కాకతీయును మైమరిపించేలా నాటి దేవాలయాలు గుర్తుకు వచ్చేలా చేస్తున్నారు. పురాతన



దేవాలయాలు పునరుద్ధరణ చేస్తూ... కొత్తవాటికి భూమి పూజ చేయిస్తూ... కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. మహమ్మదాబాద్ మండలం చౌదర్‌పల్లి గ్రామంలో రూ. 8 కోట్లతో హనుమాన్ దేవాలయం నిర్మించారు. వీటితో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలో ఆయన తిరగని గ్రామం లేదు సహాయం చేయని దేవాలయం లేదు. విద్యార్థులు చదవి పాఠశాలల్లో మౌళిక వసతుల ఏర్పాట్లలో బాగంగా తాగునీరు, ఫర్నీచర్ వంటివి సమకూర్చిపెట్టారు. పోటీ పరీక్షలకు పోయేవారికి ఉచిత శిక్షణ ఇప్పించారు. పోలీసు, ఎస్‌ఐ పోస్టులకు పోయే వారికోసం శిక్షణ ఇప్పించి బూట్లు, బట్టలు, పఠన సామాగ్రి ఏర్పాటు చేయడం వల్ల అనేక మంది పోటీ పరీక్షల్లో నెగ్గి ఉద్యోగాలు పొందారు. కళ్ల వ్యాధులను గుర్తించి పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్సలు చేయించారు. వేలాది మందికి పునర్ కంటి చూపు కల్పించారు. మహిళలకు కుట్టుమిషన్ల ద్వారా శిక్షణ ఇప్పించి అనేక మందికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నారు. అంతేకాదు ముఖ్యంగా గుండె, కాళేయం వంటి వ్యాదులు సోకిన వారికి హైదరాబాద్‌లో చికిత్స చేయించడానికి ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించారు. ఇలా చెబుతూ... పోతే ఆయన సేవలు అనేకం. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన సేవలు నియోజకవర్గంలో ప్రతి కుటుంభం ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయం పొందారంటే అతిశయోక్తి కాదు.



జాబ్‌మేళాలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలి



ఈనెల 17న ఐక్యత పౌండేషన్ ఆద్వర్యంలో జరిగే జాబ్‌మేళాలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలి. చదవుకున్న మహిళలు పది, ఇంటర్, డిగ్రీ వంటి కోర్సులు ఏవి చేసినా ఉద్యోగ మేళాకు హాజరు కావాలని ఆయన కోరారు. ఐటిఐ, నర్సింగ్, డిప్లామ వంటి కోర్సులు చేసిన వారు సైతం ఈ మేళాకు హాజరు కావాలని ఆయన తెలిపారు. 18 నుండి 30 ఏళ్ల మద్య వయసు కల్గిన వారు వచ్చి ఉపాది పొందాలని ఆయన కోరారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ వారు అందించే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కంపెనీలో పనిచేసే వారికి ప్రతి రోజు కల్వకుర్తి నుండి బస్సు నడుస్తోందన్నారు. తెలంగాణలోనే కల్వకుర్తి నియోజకవర్గం ఉపాది రంగానికి కేంద్రంగా ఉండబోతుంది. ఒక్కోక సమస్యను అధిగమించి యువతను రాణించేలా చర్యలు తీసుకుంటాం. ఉపాధి, ఉద్యోగ రంగంలో యువతకు నైపుణ్యం ఉండేలా శిక్షణ ఇస్తాం. ఆయనలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని ఆయా కంపెనీలకు పంపేందుకు కృషి చేస్తున్నాం. ప్రభుత్వ పరంగా స్కిల్ యూనివర్సిటీ , టాస్క్ ద్వారా నైపుణ్యం వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. స్కిల్ కేంద్రాల ఏర్పాటు అనేది ఎవరూ ఊహించనది. దీన్ని ప్రతి ఒకరు ఉపయోగించుకొని ఉద్యోగ, ఉపాధి పొంది ప్రయోజకులు కావాలి.

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి టాస్క్ సీఓఓ ఐక్యత పౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

సీఎం రేవంత్ రెడ్డి వల్లనే వర్గీకరణ సాధ్యం

- వర్గీకరణ సుప్రీం కోర్టు సూచన ప్రకారం జరిగింది.
- ఇందులో కృష్ణమాదిగ ప్రమేయం శూన్యం
- సిఎంను కలసిన మంద కృష్ణ
- సుప్రీం కోర్టు సూచనలకు వ్యతిరేకం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



మంద కృష్ణమాదిగ ఎన్ని కిల్లి గజ్జాలు పెట్టినా తెలంగాణలో వర్గీకరణ చేసేది సీఎం రేవంత్‌కే సాధ్యం. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో వర్గీకరణ చేయడానికి ఎందుకు ముందుకు రావడం లేదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దేవని సతీష్‌మాదిగ ఒకప్రకటనలో తెలిపారు.

సుప్రీం కోర్టు సూచనల మేరకు ఏక సభ్య కమిషన్ రిపోర్టు.

వర్గీకరణ తీర్పు లో సుప్రీం కోర్టు ఇచ్చిన సూచనల మేరకు .సామజికంగా, ఆర్థికంగా, విద్యా పరంగా, అత్యంత వెనుక బడిన, వర్గాలను పరిశీలించి ప్రస్తుత జనాభా ప్రకారం రిజర్వేషన్ ఉప వర్గీకరణ చేయాల్సింది. సుప్రీం కోర్టు సూచనల మేరకు ఏక సభ్య కమిషన్ రిపోర్ట్ సేకరించి పరిశీలించిందన్నారు.దళిత సామాజిక వర్గం లోని 59 కులాలను గ్రూప్ 1,2,3, గా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.గతంలో జస్టిస్ రామ చంద్ర రాజు కమిషన్ ఏర్పాటు చేసిన 2000 సంవత్సరం వర్గీకరణ కుల వృత్తులను దృష్టిలో పెట్టుకొని ఏబీసీడీ లుగా విభజించారని గుర్తు చేశారు.2025 ఫిబ్రవరి 1 న జరిగిన వర్గీకరణ 59 కులాలను సామజి కంగా ఆర్థికంగా, విద్యాపరంగా, అత్యంత వెనుక బడిన పట్టించుకొని కులాలను గ్రూప్ 1 గా నిర్ధారించారు. మధ్యాస్తంగా లబ్ధిపొందిన షెడ్యూల్డ్ కులాలను గ్రూప్ 2 గా నిర్ధారించారు.మెరుగైన ప్రయోజనం పొందిన షెడ్యూల్డ్ కులాలను గ్రూప్ 3 లో పెట్టారు.

సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు, సూచనలను పరిగణలోకి తీసుకోని సామజికంగా ఆర్థికంగా కులాలను పరిశీలించి వర్గీకరణ చేసిన రిటైర్డ్ జడ్జి శమిమ్ అక్తర్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఫిబ్రవరి 4. 2025 లో వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిందని గుర్తు చేశారు.మంద కృష్ణ మాదిగ వర్గీకరణ ను స్వాగతిస్తూనే బుడుగజంగాల జనాభా నూట 11 లక్షలకు 1 శాతం రిజర్వేషన్ ఇచ్చారు.అదేవిదంగా నేతకాని కులం 1.33 లక్ష జనాభాకు 1 శాతం ఇచ్చి గ్రూప్ చేయమని అడుగు చున్నారు. ఇది సుప్రీం కోర్టు తీర్పు కు విరుద్ధం కృష్ణ మాదిగ అడుగు చున్నాడని చేస్తే మళ్ళీ వర్గీకరణ ను కొట్టివేస్తారు సుప్రీం కోర్టు తీర్పు కుల జనాభా ప్రకారం వర్గీకరణ చేయమని చెప్పలేదు. సుప్రీం కోర్టు సూచనలు ఒకసారి చూడాలని సూచించారు. రిజర్వేషన్ లను పెంచాలని అవి ఇప్పుడే అమలు చేయాలనీ అంటు డిమాండ్ చేస్తున్నాడు. 50 శాతం స్లాబ్ ఉన్నందున.

రిజర్వేషన్ ఇప్పటికిప్పుడు సాధ్యపడదన్నారు.కృష్ణ మాదిగ చర్యలు పూర్తిగా రిజర్వేషన్ వర్గీకరణ కు వేతిరేకంగా ఉన్నాయి. దయ చేసి కృష్ణ మాదిగ గిల్లి పంచాయితీ చేసే పని మానుకోవాలని హితవు పలికారు. కృష్ణమాదిగ ఎన్నిక కిల్లి కజ్జాలు వేసినా చివరికి వర్గీరణ చేసేది తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డికే సాధ్యమన్నారు.

నేడు జోగులాంబ గద్వాల జిల్లాలో నూతన మండల కోసం చలో కలెక్టరేట్

నవతెలంగాణ- ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో పరిపాలన సౌలభ్యం కొరకు అదనపు మండలాలు అవసరమని ప్రజలు కోరుతున్నారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడానికి మండలాలు కోరే గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిస్తున్నాం. గద్వాల నియోజకవర్గంలో ఐదు మండలాలు మాత్రమే ఉన్నాయి అలంపూర్లో 8 మండలాలు ఉన్నాయి గద్వాల మండలంలో ఐదు మండలాలకు మరో ఐదు మండలాలని చేయాల్సిన జనాభా గ్రామాలు ఉన్న కొత్త మండలాల ఏర్పాట్లు కాలేదు రాజకీయ కారణాలచే వాయిదా పడుతూ వస్తున్న ఈ నూతన మండలాలను వచ్చే జడ్పిటిసి ఎన్నికల వరకు ప్రభుత్వం దగ్గర నూతన మండలాల ప్రతిపాదన ఉంచడానికి అఖిలపక్ష కమిటీ ఆయా పార్టీల నాయకులు ఆయా గ్రామాల నాయకులు సిద్ధమవుతున్నారు..ఈ సమావేశంలో ప్రజలు ప్రతిపాదించిన మండలాలు గ్రామాలు కావాల్సిందిగా ప్రముఖులు తెలిపారు.